విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

గురువారం 13 జూన్ 2024 8 పేజీలు

జిల్లాకు సముచిత స్థానం

- ఉమ్మడి ప్రకాశంలో రెండు మంత్రి పదవులు
- తొలి క్యాబినెట్‌లోకి అడుగు పెడుతున్న డోలా, గొట్టిపాటి
- టీడీపీ శ్రేణుల్లో ఆనందోత్సహాలు
- బాబు ప్రమాణ స్వీకారానికి భారీగా తరలిన కూటమి శ్రేణులు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు :
తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం కొలువుతీరింది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో 24 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. వీరిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా నుంచి కొండేపికి చెందిన డోలా బాల వీరాంజనేయస్వామి, అద్దంకికి చెందిన గొట్టిపాటి రవికుమార్‌లు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. మొట్టమొదటి సారి వీరు క్యాబినేట్‌లోకి అడుగు పెట్టారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెండు మంత్రి పదవులు దక్కడంతో ప్రకాశం జిల్లాకు సముచిత స్థానం దక్కినట్లయింది. దీంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లువిరిస్తుంది. బుధవారం ప్రమాణ స్వీకారం సందర్భంగా జిల్లా నుంచి తెలుగుదేశం, బీజేపి, జనసేన పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున విజయవాడకు తరలివెళ్లారు. ఐదు సంవత్సరాల తరువాత మరోసారి తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడంతో తెలుగుదేశం శ్రేణులందరూ ఉత్సాహంగా ఉన్నారు. ముందుగా అనుకున్నట్లే జిల్లాలోని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొండేపి ఎమ్మెల్యే స్వామి మంత్రిగా ప్రమాణం చేశారు. తెలుగుదేశం పార్టీకి విదేయుడుగా దామచర్ల కుటుంబానికి భక్తుడిగా ఉన్న స్వామికి మంత్రి పదవి దక్కడంపై జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నాయకులు టీడీపీ శ్రేణులు బాణసంచాల కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా విభజన అనంతరం అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లాలో కలిసింది. అయినప్పటికీ గొట్టిపాటి రవికుమార్‌కు మంత్రి వర్గంలోకి తీసుకొని చంద్రబాబు నాయుడు అందరి మన్ననలు పొందారు. గొట్టిపాటి రవికుమార్ కూడా గడిచిన ఐదేళ్లలో అనేక ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. ఆయన వ్యాపార సామ్రాజ్యంపై జగన్ ప్రభుత్వం కక్ష్యకట్టి ఆర్థిక మూలాలను దెబ్బతీసింది. గత ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న గొట్టిపాటి రవికుమార్ ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లోను అద్దంకి నుంచి పోటీ చేసి భారీ మెజార్టీతో విజయకేతనం ఎగురవేశారు. ఆయన ఆత్మవిశ్వాసమే ఈరోజున తనను మంత్రి పదవి వరకు తీసుకొచ్చింది. ఎన్నికల సందర్భంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే అద్దంకి నియోజకవర్గాన్ని ఉమ్మడి ప్రకాశంలో కలుపుతామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. మరోసారి రాష్ట్రంలో తెలుగుదేశం అధికారంలోకి రావడంతో ఉమ్మడి ప్రకాశం నుంచి విడిపోయిన అద్దంకి నియోజకవర్గం ఒకటి రెండు నెలల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కలిసే అవకాశం ఉంది. దీంతో ఆ నియోజక వర్గంలోని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం సందర్భంగా జిల్లాలోని ఒంగోలు, దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి, కొండేపి, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గాలకు చెందిన టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పెద్ద ఎత్తున విజయవాడకు తరలివెళ్లారు. అయితే నియోజకవర్గానికి 150 పాసులు మాత్రమే ఇచ్చారు. అయినా కూడా పాసులు లేకుండానైనా ప్రమాణ స్వీకారం మధుర క్షణాలను తిలకించేందుకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో విజయవాడకు వెళ్లాకు జిల్లాకు మంత్రివర్గంలో సముచిత స్థానం దక్కడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇక జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు ఆత్మవిశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లాలో అనేక సమస్యలున్నాయి. ముఖ్యంగా జిల్లాలో గుండ్లకమ్మ, వెలుగొండప్రాజెక్టుల ద్వారా ప్రజలు సాగునీరు, తాగునీరు ఆశిస్తున్నారు. ఈ ప్రభుత్వం హయాంలోనైనా ఈ కల సాకారం అవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు. మరోపక్క జిల్లాలో అనేక సమస్యలు ఉన్నాయి. వీటన్నింటికి ఈ ప్రభుత్వంలోనైనా పరిష్కారం దొరుకుతుందన్న విశ్వాసంతో ప్రజలు పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి ఆదరించారు. గడిచిన ఎన్నికల్లో దర్శి, వైపాలెం మినహాయిస్తే మిగితా అన్నిచోట్ల టీడీపీకి చెందిన అభ్యర్థులు విజయకేతనం ఎగురవేశారు.

సెలవులకు సెలవు

- నేటి నుంచి విద్యాసంస్థల పున:ప్రారంభం
- ఇప్పటి వరకు జిల్లాకు చేరని స్కూల్ బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్లు

విశాలాంధ్ర-ఒంగోలు : గురువారం నుండి జిల్లాలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు విద్యాసంస్థలు పున:ప్రారంభం కానున్నాయి. అయితే ప్రతి ఏడాది జూన్ 12వ తేదీన విద్యాసంస్థలను పున:ప్రారంభం అవుతుండగా ఈ ఏడాది మాత్రం ఒక రోజు లేటుగా విద్యాసంవత్సరం ప్రారంభమయ్యింది. అయితే ఈ పాటికే జిల్లాకు రావాల్సిన విద్యార్థుల బ్యాగులు, పాఠ్యపుస్తకాలు, బూట్లు ఇప్పటి వరకు రాలేదు. ప్రధానంగా ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికలు జరిగిన నేపథ్యంలో అధికారులు వీటిపై దృష్టి సారించలేదని తెలుస్తుంది. ఈ ఏడాది ఎన్నికల ప్రక్రియ మార్చి నుండే ప్రారంభమయ్యింది. అప్పటి నుండి అధికారులు పూర్తి స్థాయిలో ఎన్నికలపైనే దృష్టి సారించారు. మాజీ ముఖ్యమంత్రి విద్యార్థులకు రావాల్సిన అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన వంటి పథకాలకు బటన్‌లు నొక్కినప్పటికీ అవి మాత్రం ఖాతాలలో పడలేదు. ఎన్నికలకు రెండు రోజుల ముందు వరకు ఎటువంటి వ్యాఖ్యలు చేయని జగన్ హటాత్తుగా వాటిని వెంటనే లబ్ధిదారుల ఖాతాలలో వేయాలని సుప్రీం కోర్టు వరకు వెళ్లారు. అయితే న్యాయస్థానాలు మాత్రం అవి కేవలం ఎన్నికలలో లబ్ధిపొందేందుకు బటన్ నొక్కిన వెంటనే నగదు ఖాతాలలోకి వేయలేదని, ఎన్నికలు అయిపోయిన మరునాడే వాటిని వేసుకోవచ్చని తీర్పునిచ్చింది. అయితే ఇప్పటి వరకు వాటి మిగతా 2 లో ...

బాపట్ల జిల్లా నుంచి ఇరువురికి మంత్రివర్గంలో చోటు

- ఐదోసారి గెలిచి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్
- హ్యాట్రిక్ విజయాలతో మంత్రివర్గంలో చోటు సాధించిన రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్
- అభివృద్ధిలో పరుగులు పెట్టనున్న జిల్లా
- జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇవ్వటంపై సర్వత్రా హర్షం

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల :
రాష్ట్రంలో తెలుగుదేశం, బీజేపీ, జనసేన కూటమి ప్రభుత్వం కొలువదీరింది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడుతో పాటు మంత్రులు బుధవారం ప్రధాని నరేంద్రమోదీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. జిల్లా నుంచి శాసనభకు ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌లు రాష్ట్ర మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. గొట్టిపాటి అనగాని ఇరువురు మంత్రి పదవి చేపట్టడం తొలిసారి. ఇరువురు ప్రమాణ స్వీకారం చేయడంతో అద్దంకి రేపల్లె నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్ ఆనందంతో ఉత్సాహంగా సంబరాలు చేసుకుంటున్నారు. అద్దంకి నియోజకవర్గానికి మంత్రి పదవి దక్కటం ఇదే తొలిసారి.

– గొట్టిపాటి రవికుమార్ వరసగా ఐదుసార్లు గెలిచి ఈ సారి మంత్రిగా అడుగు పెట్టబోతున్నారు. ప్రజలకు సేవ నియోజకవర్గ అభివృద్ధి ప్రధాన అజెండాగా గొట్టిపాటి తన మార్క్‌ను సంపాదించుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు అవసరమైనది తాను చేయాలనుకున్నది సూటిగా చేయటం మాటలు తక్కువగా చేసి పనులు చేసి ఔరా అనిపించుకోవటం గొట్టిపాటి నైజం. గొట్టిపాటికి మంత్రి పదవి కేటాయించటంతో అభివృద్ధి వెనకపబడిన నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తారనే దృఢ విశ్వాసం ప్రజల్లో ఉంది. అదేవిధంగా గుండ్లకమ్మ నదిపై కట్టిన చెక్ డాం ద్వారా తాగునీరుతో పాటు సాగునీరు సకాలంలో అందుతాయని అన్నదాతలు వ్యవసాయం చేయటంలో ఇబ్బందులు ఉండవని భావిస్తున్నారు. నియోజకవర్గంలో అంతర్గత రోడ్లు చేపడతారని నియోజకవర్గ రూపు రేఖలు మారుతాయనే విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇన్నీ ఆశలు పెట్టుకున్న నియోజకవర్గ ప్రజలు గొట్టిపాటిని అత్యధిక మెజార్టీతో గెలిపించటంతో మంత్రి పదవి వరించటంతో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు బుధవారం బాణాసంచా కాల్చుతూ సంబరాలు చేసుకున్నారు.

– రేపల్లె నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ విజయాలు మిగతా 2 లో ...

బీసీలకు కేబినెట్‌లో సింహభాగం అభినందనీయం

బీసీ కులాల జెఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు

విశాలాంధ్ర-ఒంగోలు : రాష్ట్రంలో ఏర్పడిన క్యాబినెట్లో అత్యధిక భాగం బీసీలకు అవకాశం కల్పించిన కూటమి అగ్ర నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో ఎన్నడూ లేని విధంగా 164 అసెంబ్లీ స్థానాలలో కూటమి అభ్యర్థులు విజయం సాధించడంలో నూటికి 50శాతంగా ఉన్న బీసీల పాత్ర వలనే విజయం సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం బీసీల ఓటు బ్యాంకుగా వాడుకున్నారని 56 కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించుకున్న మోసం చేసిందని తెలిపారు. గతంలో రాష్ట్రంలో ఐదు సంవత్సరాలు ప్రజాస్వామ్యం లేకుండా పాలన సాగిందని నేడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజాస్వామ్య బద్ధంగా పాలన సాగించాలని కోరారు ప్రత్యేక హోదా సాధించి రాష్ట్రాన్ని రంగాలలో అభివృద్ధి ఇచ్చిందే విధంగా కొత్త ప్రభుత్వం ప్రయత్నం చేయాలని విజ్ఞప్తి చేశారు.

టీవీలకు అతుక్కున్న జనాలు

విశాలాంధ్ర-సంతనూతలపాడు : సంతనూతలపాడు మండలం వేములపాడు గ్రామంలో బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని వేములపాడు టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మారెళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ప్రజలు అభిమానులు భారీగా చేరి తిలకించారు. ముందుగా తెలుగుదేశం పార్టీ జెండాని ఆవిష్కరించి విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. గ్రామ సచివాలయం వద్ద చంద్రబాబు నాయుడు ప్రమాణ కారోత్సవ వేడుకలను లైవ్ టెలికాస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శీలం రామారావు గ్రామ నాయకులు మారెళ్ళ రామారావు ఎస్ వెంకట్రావు ఎం వెంకటేశ్వర్లు ఏ కమలాకర్ రావు తదితరులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శి ఏ పెద్దబ్బాయి లైవ్ టెలికాస్ట్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

తెలుగు మహిళల ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర-పామూరు : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా నాలుగవసారి ప్రమాణ స్వీకారం బుధవారం చేశారు. స్థానిక పువ్వాడి రాధాకృష్ణ కళ్యాణ మండపంలో తెలుగు మహిళలు ఆధ్వర్యంలో సంబరాలు చేసుకున్నారు. కేక్ కట్ చేసి చంద్రబాబు నాయుడుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, మాజీ యమ్.పి.పి పువ్వాడి తిరుపతమ్మ, మహిళ శ్రేణులు పాల్గొన్నారు.

సెలవులకు సెలవు

(మొదటిపేజీ తరువాయి)

అతీగతీ లేదు. దీంతో పేద విద్యార్థులు నగదు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థుల తల్లితండ్రులు సైతం ఇప్పుడు ఒక్క సారే అంత నగదు ఎక్కడ నుండి తెచ్చుకోవాలో అర్థం కాక నానా ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభం రోజున్నా ఆయా నగదు అకౌంట్లలో పడతాయనే విద్యార్థుల తల్లితండ్రులకు నిరాశే మిగిలింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థులకు రావాల్సిన పథకాల నగదును వెంటనే వచ్చేలా చర్యలు తీసుకోవాలని, అలాగే విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, బ్యాగులు,బూట్లు వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వర్షం కోసం రైతన్నల ఎదురుచూపులు

- ఊరిస్తున్న మబ్బులు.. ఊసేలేని వానలు
- నైరుతి రుతుపవనాలు మందగించటమే కారణం
- జాడ లేని తొలకరి

విశాలాంధ్ర-బీసీపల్లి : వర్షాల కోసం రైతన్నలు ఎదురుచూపులు చూస్తున్నారు. ఆరుగాలం కష్టించే రైతన్నలు వరుణదేవుడి కరుణ కోసం ఎదురుచూస్తున్నారు. ఖరీఫ్ ఆరంభమై 15 రోజులు గడుస్తున్నా వర్షం జాడలేదు మబ్బులు పట్టి ఊరించటం ఉసురుమనిపించడం తప్ప సాధారణ వర్షపాతం ఇప్పటివరకు నమోదు కాలేదు. సాధారణంగా తొలకరి వర్షాలు కురిస్తే జూన్ మొదటి వారం నుంచి ఆరుతడి మెట్టపంటల సాగు ఆరంభమవుతుంది. పలుచోట్ల చిరుజల్లులు కురిసినప్పటికీ ఆ వానలు విత్తుకునేందుకు ఉపయోగపడటంలేదని ఈ ఏడాది రెండవ వారం ముగుస్తున్నా వర్షం జాడ కానరావడం లేదు. సాధారణంగా మే చివరి వారంలో కురిసిన వర్షాలకు రైతులు దుక్కులు దున్నే విత్తనాలు వేస్తారు. కానీ వర్షాలు లేక పత్తి పంటతోపాటు పెసర మొక్కజొన్న పంటల సాగు ఆలస్యం అవుతోంది.ఈ ఏడాది వేసవికాలంలో సగటున 43 డిగ్రీల పైనే ఉష్ణోగ్రతలు నమోదవడం గమనార్హం. టారెత్తుతున్న ఎండలతో ప్రజలు విలవిలలాడారు అయితే పలుచోట్ల తేలికపాటి వర్షాలు కురవటంతో వాతావరణం కాస్త చల్లబడింది గతంలో ఎన్నడూ లేనివిధంగా రైతులు ఈసారి పొడి దుక్కుల్లోనే పత్తి విత్తనాలు నాటారు. ఎండలకు విత్తనాలు పొట్లిపోయే అవకాశం ఉందని వాపోతున్నారు. వర్షాలు ఇప్పుడు కురిసినా మొలకెత్తే అవకాశంలేదని మళ్లీ విత్తనాలు నాటాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఏడాది సకాలంలోనే నైరుతీ రుతుపవనాలు ప్రవేశించినప్పటికీ ఆశించిన మేర వర్షాలు పడటం లేదు నైరుతి రుతుపవనాలు మందగించడంతో సరైన వర్షపాతం నమోదు కాలేదు. ఏడాది ఖరీఫ్ లో ఇప్పటివరకు సాగుకు అనుకూలమైన వర్షాలు కురవక పోవడంతో సాగు చతికిలపడిపోతుంది. మృగశిర కార్తెతో వర్షాకాలం ప్రారంభమై వాతావరణమంతా చల్లబడుతుందని ఆశించిన రైతులు వరుణుడి కోసం ఎదురు చూడక తప్పడం లేదు. జూన్ మొదటి వారంలోనే తొలకరి పలకరించాల్సినప్పటికీ నైరుతి రుతుపవనాలు మందగించడంతో రెండు వారాలైన రైతులకు అనుకూలమైన వర్షాలు పడకపోవడంతో ఖరీఫ్ సీజన్ వెనక్కివెళ్తోంది.

ముందుగా నాటిన విత్తనాలు మొలకెత్తేనా?

తొలకరి వర్షాలు కురుస్తాయన్న ఆశతో రైతులు జూన్ మొదటి వారం నుంచి పత్తి విత్తనాలు విత్తారు. 15 రోజులు గడిచినా వర్షాలు లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో వర్షం కురిసినా మొలకెత్తే అవకాశం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. విత్తనాలు నాటి తొలకరి వర్షం కురియగానే మొలకెత్తుతాయని ఆశించిన రైతులకు వర్షాలు లేకపోవడంతో విత్తనాలు మళ్ళీ విత్తుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అధిక దిగుబడినిచ్చే పేరున్న కంపెనీల విత్తనాలను రైతులు అధిక ధర చెల్లించి కొనుగోలు చేశారు.

అమరావతి మైదానంలో టీడీపీ సంబరాలు

విశాలాంధ్ర-కనిగిరి : తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుతో పాటు సహచర మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్ నందు మహిళలు, టిడిపి శ్రేణులు సంబరాలు బుధవారం చేశారు. అమరావతి గ్రౌండ్స్ ఆవరణలో శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక స్క్రీన్ ఏర్పాటు చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోపాటు సహచర మంత్రివర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం కార్యక్రమంను వీక్షించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు సహచర మంత్రివర్గ సభ్యుల చిత్రపటాలకి పాలాభిషేకం నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, ఆయన పరిపాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని మహిళలు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. దార్శనీకుడైన చంద్రబాబు వెలిగొండ, పోలవరం ప్రాజెక్టుతో పాటు రాజధాని అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేసి అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తారన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయ న్నారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రజలకు చేసిన సేవా కార్యక్రమాలకు ప్రజల ఆశీస్సులతో ఘన విజయం సాధించారన్నారు. కనిగిరి నియోజకవర్గం ఉగ్ర నరసింహారెడ్డి నాయకత్వంలో అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జనసేన చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ శ్రేణులు, మెప్మా సభ్యులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా నుంచి ఇరువురికి మంత్రివర్గంలో చోటు

(మొదటిపేజీ తరువాయి)

సాధించిన అనగాని సత్యప్రసాద్‌కు చంద్రబాబు మంత్రి వర్గంలో చోటు సాధించారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూటమి తరుపున టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన అనగాని 40 వేలు ఓట్లు మెజార్టీ సాధించి జిల్లాలో అత్యధిక మెజార్టీ నమోదు చేశారు. నియోజకవర్గ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ భరోసా ఇచ్చి పలకరించటం అనగాని ఆత్మీయతకు నిర్వచనం అని ప్రజలు అభివర్ణిస్తారు. ప్రజల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ఆర్థికంగా చేయూత నిచ్చి సహకరించటం అనగానికి పెట్టింది పేరుగా ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది. గత వైసీపీ పాలనలో అభివృద్ధిలో వెనకబడిన రేపల్లె నియోజకవర్గాన్ని అన్నీ విధాలుగా అభివృద్ధి చేస్తారని ప్రజలు విశ్వసిస్తున్నారు.

- బాపట్ల జిల్లాలో ఆరు నియోజకవర్గాలు టీడీపీ అభ్యర్థులు గెలిచి జిల్లాను క్లీన్ స్వీప్ చేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు జిల్లాకు రెండు మంత్రి పదవులు ఇవ్వటం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అన్నీ రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ప్రధానంగా సాగునీరు, తాగునీరు సమస్యగా జఠిలంగా ఉన్నా ఇరువురు మంత్రులు సమస్యకు చెక్ పెడుతారనే భావన ప్రజల నుంచి వ్యక్తం అవుతుంది.

ఇరువురు మంత్రులు జిల్లా పురోభివృద్ధికి సహకరిస్తారని అభివృద్ధిలో దూసుకుపోవటం ఖాయమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అనగాని గొట్టిపాటికి మంత్రి పదవులు రావటంపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకుంటున్నారు.

ఇద్దరు ఎర్రచందనం దొంగలు అరెస్ట్

ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని చింతలపల్లె గ్రామం వద్ద ఎర్రచందనం అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ అధికారులు బుధవారం తెల్లవారుజామున పట్టుకున్నారు. వారి నుండి 107 ఎర్రచందనం దుంగలు ఒక ఆటోను స్వాధీన పరుచుకున్నారు. కొమరోలు నుంచి తాటిచెర్ల మోటో మీదుగా హైదరాబాదుకు తరలించేందుకు సిద్ధంగా ఉన్న ఆటోను సమాచారం అందటంతో వలపన్ని పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ఏరువాకను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : ఈనెల 22వ తేదీన జరిగే ఏరువాక కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి ఈనెల 15వ తేదీన యర్రగొండపాలెంలోని సీపీఐ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహిస్తామని రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు బాణాల రామయ్య, ఎం సాంబశివరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వారు మాట్లాడుతూ రైతులకు సాగు సాయం కింద ఎకరాకు రూ.15 వేలు అందించాలని, వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లు రాయితీపై అందించాలని, పెట్రోల్, డీజిల్ రాయితీపై అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వెలుగొండ ప్రాజెక్టుకు అవసరమైన నిధులు కేటాయించి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.హనుమారెడ్డి, కార్యదర్శి కె.వీరారెడ్డి పాల్గొంటారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని రైతు సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రైతు సంఘం జిల్లా నాయకులు దేవపల్ల శ్రీనివాస్, రైతు నాయకులు ఎన్ తిరుపతయ్య పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ తిరునాళ్ల

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరులో యాదవసంఘం ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొండపాటూరి పోలేరమ్మ తిరునాళ్ళ ఘనంగా నిర్వహించారు ఎన్నికల కోడ్‌తో గతనెల ఆగిపోయింది ఈనేపథ్యంలో మంగళవారం జరిగిన తిరునాళ్ళలో 5 ఎద్దుల ప్రభలు 5 పొట్టేళ్ళ ప్రభలతో పాటు మూడు రిక్షాలపై మొత్తం 12 ప్రభలు విద్యుత్ కాంతులతో వీరతాళ్ళ మోతలతో బొమ్మిఅవులు సాంస్కృతిక కార్యక్రమాలు విచిత్ర వేషాలతో నృత్యాలతో అత్యంత వైభవంగా గ్రామ పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. యువత వీరతాళ్ళుతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం బుధవారం పొంగళ్ళుతో ముగిసాయి. ఈ కార్యక్రమాన్ని యాదవ సంఘం కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఎన్డీఏ కూటమి ప్రమాణ స్వీకారోత్సవ సంబరాలు

విశాలాంధ్ర-పామూరు : ఎన్డీఏ కూటమి ప్రమాణ స్వీకారోత్సవం వేడుకలను బుధవారం మండలంలో పెద్ద ఎత్తున జరుపుకున్నారు. పట్టణంలో జనసేనా ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. జనసేన పార్టీ నూటికి నూరు శాతం ఫలితాలు సాధించడంతో మమ్మీ డాడీ సెంటర్‌లో ఏర్పాటుచేసిన 100 కేజీల కేక్ ను జనసేన, టిడిపి బిజెపి నాయకులు కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. జనసైనికులు డీజే ముందు డ్యాన్సులతో చిందులు వేశారు. పట్టణంలో పెద్ద ఎత్తున బాణసంచా పేల్చారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు,జనసేన జిల్లా కార్యదర్శి వై రహీముల్లా, బిజెపి కనిగిరి అసెంబ్లీ కార్యదర్శి కొండిశెట్టి వెంకటరమణయ్య, పందిటి హరీష్, దరిశి ఏడుకొండలు, షేక్ సందాని బాషా, మాజీ సర్పంచులు డివి మనోహర్, కావిటి సుబ్బయ్య, షేక్ ఖాజా

రహంతుల్లా,గోస్తు అనిల్, గుత్తి మహి రాయల్, దేవరపు మాల్యాద్రి, భక్తుల సత్యం మంచిగంటి రమేష్ బాబు, గుత్తి రాజా, మద్దిశెట్టి రమాదేవి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-కనిగిరి : బాల కార్మిక వ్యవస్థను సమూలంగా నిర్మూలిద్దాం అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ ఉన్నారు.బుధవారం కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని కాశి రెడ్డి ఎస్టీ కాలనిలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలలంతా చదువుకునేలా కృషి చేద్దాం అని అన్నారు. బాలలపై సాగుతున్న సాంఘిక అన్యాయాలను వ్యతిరేకిద్దాం అని, బాల్య వివాహాలు వద్దే వద్దని ప్రతి ఒక్కరికీ చాటి చెబుదామని, బాలల భవిష్యత్తు కోసం అందరూ కలిసి కృషి చేద్దామని అన్నారు. విద్యా హక్కు చట్టం ప్రకారం బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని చట్టంపై అవగాహన కలిగించారు. చదువుకుంటున్న విద్యార్థులు చదువును మధ్యలోనే ఆపేసి పనికి వెళితే మీ పాఠశాల ఉపాధ్యాయులకు లేదా ప్రభుత్వ అధికారులకు తెలియజేయండి అని విద్యార్థులకు చెప్పారు. గుర్తించిన బాల కార్మికులను, బాలలను బాలల సంక్షేమ కమిటీ ముందు ప్రవేశపెట్టడం, బాల కార్మిక వృత్తి నుండి విముక్తులను చేసి వారికి ప్రభుత్వం ద్వారా పునరావాసం కల్పించడం జరుగుతుందని అన్నారు. పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఈ సంవత్సరం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనే ధ్యేయంగా

ఐక్యరాజ్యసమితి ప్రవేశపెట్టిన "మన కట్టుబాట్లపై చట్టం చేద్దాం బాల కార్మికులను అంతం చేద్దాం"అనే థీమ్‌తో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సామాజిక బాధ్యత అందరూ సహకరించాలని కోరారు. బాలలకు న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందిస్తున్న ఉచిత సేవలు గురించి వివరించారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ జి.ఎస్ అండ్ జి.డి.కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, కాలనీ వాసులు, బాలలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఘటన ఉద్యమ నాయకురాలు

రాధక్కకు విప్లవ జోహార్లు

విశాలాంధ్ర-ఒంగోలు : సిపిఐ ఎంఎల్ ప్రతిఘటన ఉద్యమ నాయకురాలు అక్కినేని నిర్మల ఆలియాస్ రాధక్క ఈనెల 11ఉదయం 9 గంటలకు చనిపోయారు. కామ్రేడ్ రాధక్క సంతాప కార్యక్రమం బుధవారం ఒంగోలులోనే మంచి పుస్తకం షాపు దగ్గర ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా రాధక్క చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలియజేస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించడం జరిగింది. ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు మాట్లాడుతూ కామ్రేడ్ రాధక్క మార్క్సిజం లేని నిజం మావో ఆలోచన విధానం వెలుగులో కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ఉద్యమ సహచర నాయకురాలిగా గోదావరి లోయ ప్రతిఘటన పోరాట ఉద్యమ నాయకురాలిగా కేంద్ర నాయకురాలిగా ఎదిగిందన్నారు. రాజ్య హింసను ఎన్కౌంటర్లను ఎదుర్కొని అక్రమంగా నిర్బంధించబడి జైలు జీవితం గడిపారని అన్నారు. ఆమె విప్లవస్ఫూర్తితో కమ్యూనిస్టు విప్లవకారులు ఐక్యంగా ముందుకు సాగాలని అన్నారు. సిపిఐ ఎంఎల్ రెడ్ స్టార్ జిల్లా కార్యదర్శి బీమవరపు సుబ్బారావు మాట్లాడుతూ కామ్రేడ్ రాధక్క కాకినాడలో పాలి టెక్నిక్ చదువుతూ అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించారు. నక్సల్ బరి ఉద్యమ ప్రేరణతో గోదావరి లోయ ప్రతిఘటన పోరాట నాయకురాలిగా ఎదిగారని, కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి, బత్తుల వెంకటేశ్వరరావు తదితరులు నాయకత్వంలో పగిడేరులో పోలీసుల దగ్గర ఆయుధాలు గుంజుకొని విప్లవోద్యమంలో అనేక గిరిజన ఉద్యమాలకు గోదావరి లోయ ప్రాంతంలో ఉద్యమ నిర్మాణానికి ఆమె చేసిన కృషి ఉన్నతమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కొంగర నరసింహ, కార్మిక నాయకులు బి శివరావు, అరుణోదయ రాష్ట్ర నాయకులు సామేలు, సమతదళ్ ఫోర్స్ నాయకులు పాలడుగు రమేష్, ఓపిడిఆర్ జిల్లా అధ్యక్షులు గాలి సంగీతరావుప్రజాస్వామిక వాదులు ఆవుల సుబ్రమణ్యం, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ పేరయ్య గారు నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు ధరణికోట లక్ష్మీనారాయణ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

నూతన మంత్రివర్గానికి స్వాగతం

డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-దర్శి : ఆంధ్ర రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధి ధ్యేయంగా అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ సామాజిక సమతూకంతో యువతరానికి పెద్దపీట వేస్తూ నేడు మన నవ్యాంధ్ర రథసారథి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా మరో 24 మంది మంత్రులుగా కూటమి ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో ప్రజల మధ్య పట్టాభిషేకం జరిగింది. అంగ రంగ వైభవంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సముచిత స్థానం కల్పిస్తూ నూతనంగా 17 మందికి తొలిసారి మంత్రివర్గంలో స్థానం కల్పించడం హర్షణీయం. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ బడుగు బలహీన వర్గాలతో పాటు కాపురెడ్డి బలిజ కమ్మ కులాలతో సామాజిక న్యాయంతో కూడిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయడం చూస్తే ఇది ప్రజా ప్రభుత్వంగా చెప్పవచ్చు. మన యువ నేత నారా లోకేష్ పార్టీ అధ్యక్షులు

అచ్చం నాయుడు వంటి అనేక మంది పెద్దలు ఈ మంత్రివర్గంలో ఉండడం ఎంతో గర్వకారణం. ఇక ముఖ్యంగా మన ప్రకాశం జిల్లా నుండి ఇద్దరికీ మంత్రి వర్గంలో స్థానం లభించడం మనకెంతో గర్వకారణం. ముఖ్యంగా వారిలో మా బాబాయి ఓటమి ఎరగని నాయకుడు అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ఉండడం నాకు ఎంతో ఆనందంగా ఉంది. అదేవిధంగా మరో సీనియర్ నాయకులు బాల వీరాంజనేయ స్వామి ఉండడం కూడా మన జిల్లా అభివృద్ధిలో ముఖ్య పాత్రగా చెప్పవచ్చు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు లోకేష్ పవన్ కళ్యాణ్ సారధ్యంలో బిజెపి సహకారంతో ఏర్పడిన మన ప్రభుత్వం మన జిల్లా మంత్రులు గొట్టిపాటి రవికుమార్ స్వామి సహకారంతో మన దర్శిని అభివృద్ధి చేసుకుందాం దర్శిలో సమస్యలను పరిష్కరించు కునేందుకు నా వంతుగా నేను కృషి చేస్తానని గొట్టిపాటి లక్ష్మి అన్నారు.

ప్రమాణ స్వీకారం ఉత్సవాన్ని తిలకించిన అధికారులు

విశాలాంధ్ర-పామూరు : విజయవాడకు సమీపంలో కేసరపల్లి వద్ద బుధవారం జరిగిన ఎన్డీఏ కూటమి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమాన్ని తిలకించేందుకు మండలంలోని గుడ్లగూడు, కంబాలదిన్నె గ్రామంలతో పాటు మండల కేంద్రమైన పామూరులో లైవ్ వీక్షణ కార్యక్రమాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. పట్టణంలోని అనిల్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన వీక్షణలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, టిడిపి శ్రీనివాసులు, మైనార్టీ సెల్ నాయకులు షేక్ గౌస్ బాషా, హాజీ గౌస్, దేవరపు మాల్యాద్రి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, టిడిపి, జనసేన బిజెపి కార్యకర్తలు తిలకించారు.

ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య యాదవ్‌కు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పామూరు : చీరాల శాసనసభ్యులు ఎంఎం కొండయ్య యాదవ్‌ను మాజీ మండల అధ్యక్షులు గుంటుపల్లి దశరథ రామయ్య, ఎంపీటీసీ బొల్లా నరసింహారావు చౌదరిలు బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలశారు. దశరథ రామయ్య, నరసింహారావు చౌదరిలు ఎమ్మెల్యే ఏం ఏం కొండయ్య యాదవును శాలువతో సత్కరించి, పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

శివం శరణాలయంలో అన్నదానం

విశాలాంధ్ర-ఒంగోలు : ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా, పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శుభ సందర్భంగా బుధవారం సంతపేటలోని శివం శరణాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. శివం ఫౌండేషన్ ఆధ్వర్యంలో తొలుత కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నగరంలోని పలు ప్రాంతాల్లో శివం సంచార వాహనం ద్వారా 300 మందికి పైగా అనాథలకు అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకలకు బీజేపీ మైనారిటీ మోర్చా సెల్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఖలీఫ్ తుల్లా భాషా, టిడిపి నగర కార్యదర్శి దాయినేని ధర్మ, టీడీపీ నేత చౌదరి, ప్రజా రచయిత డాక్టర్ మోగిలి దేవ, వడ్డెంపూడి సుజాత, శివం ఫౌండేషన్ చైర్మన్ గొల్లపూడి శ్రీహరి,మండవ సుబ్బారావు, కంది మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. పాల్గొన్నవారు నూతనంగా ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడిచేలా పాలన ఉండాలని ఆకాంక్షించారు.

స్టూడెంట్ కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని మండల పరిషత్, జిల్లా పరిషత్ యాజమాన్యాల లో కొనసాగుతున్న పాఠశాలలకు బుధవారం స్టూడెంట్ కిట్లు(విద్యా కానుక) లను పంపిణీ చేశారు. ఒకటి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలను మండల విద్యాశాఖ అధికారిణి-2 కటూరి శ్రీలక్ష్మి ఆయా పాఠశాలల బాధ్యులకు అందజేశారు. పాఠశాలల పునః ప్రారంభ రోజైన గురువారం విద్యార్థిని విద్యార్థులకు అందజేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

ప్రమాణ స్వీకారాన్ని తిలకించేందుకు ఎల్ఈడీ స్క్రీన్‌లు

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిచిన కూటమి అభ్యర్థుల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవంను తిలకించేందుకు బుధవారం ఉప్పుగుండూరు గ్రామములో తెలుగుదేశం ఆధ్వర్యంలో నల్లూరి సతీష్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో యల్ఈడీ స్క్రీన్ ద్వారా ప్రజలు తిలకించేందుకు ఏర్పాటు చేసారు. తద్వార ప్రజలు ప్రమాణ స్వీకారోత్స వంను ఆసక్తిగా తిలకించారు. అనంతరం అన్నదానం చేసారు.

ఈ కార్యక్రమములో యన్‌డీఏ కూటమి నాయకులు, కనగాల శ్రీనివాసరావు, పెంట్యాల కోటేశ్వరావు, పెంట్యాల శ్రీనివాసరావు, జంజనం వెంకట సుబ్బయ్య, బెల్లం శ్రీనివాసరావు, పొట్లూరి నాగమల్లేశ్వరావు, బెల్లం శ్రీని వాసరావు, కుంచాల నాగరాజు, వెంకటేష్, మసిముక్కు భాస్కర్, కొంజేటి రామకృష్ణ, పెంట్యాల వెంకటేశ్వర్లు, జాలాది సురేంద్ర, జూపూడి. బాబురావు, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పంచాయతీ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ,మంత్రుల ప్రమాణ స్వీకారోత్సవంను తిలకిం చేందుకు టివిలను ఏర్పాటు చేసారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-కొనకనమిట్ల : టిడిపి అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాలుగో సారి ముఖ్యమంత్రిగా తన క్యాబి నెట్‌లోని, మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం, బుధవారం విజయవాడ సమీపంలోని గన్నవరం ఐటీ పార్క్ సమీపంలో జరిగిన సందర్భంగా కొనకనిమిట్ల మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన, బిజెపి పార్టీల నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని తిలకించి, ఆనందించారు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని ఆకాంక్షించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి తరలి వెళ్లిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు ఎం బాబురావు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు పెరికేసుకుదేవ్ బూన్, ముప్పా కాటమరాజు, నాయకులు భాషాపతి నాయుడు, కుందూరు కాశిరెడ్డి, భీమాంజనేయరెడ్డి, వేంపాటి శ్రీకాంత్ రెడ్డి, ముక్కాల శ్రీనివాసులు రెడ్డి, కే సాల్మన్, వరికుటి వెంకటరామిరెడ్డి, కనకం నరసింహారావు, తాటిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, కిలారి బొంతయ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు.

సమస్యలతో పాఠశాలలు స్వాగతం

-నేటి నుండి మోగనున్న బడి గంటలు

-సెలవులకు బై బై .. ఫిట్‌నెస్ లేని బస్సులపై ఆందోళన

-ప్రైవేటు పాఠశాలల్లో దోపిడికి అడ్డుకట్ట వేసేది ఎవరూ?

విశాలాంధ్ర-అవనిగడ్డ : సెలవులలో ఆట పాటలతో సేదతీరిన విద్యార్థులకు నేటి నుండి పాఠశాలు స్వాగతం పలుకుతున్నాయి. నూతన విద్యా సంవత్సరం గురువారం నుండి ప్రారంభం కానుండగా దివిసీమలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలన్నీ పునఃప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు నూతన ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించింది. కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా విద్యా ప్రమాణాలు పెంపొందించడంతో పాటు మౌళిక వసతులకు శ్రీకారం చుట్టారు. గత ప్రభుత్వంలో నాడు నేడు కార్యక్రమంలో భాగంగా కొన్ని పాఠశాలలకు మెరుగులు దిద్దిన విషయం తెలిసిందే. నూతన విద్యా విధానంలో భాగంగా గత ప్రభుత్వం కొన్ని మార్పులు చేసినప్పటికి పెద్దగా కొన్ని ఆచరణలో మాత్రం అమలు కాలేదు. విద్యా కానుక పంపిణీ నూతన విద్యా సంవత్సరం ప్రారంభం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వస్తువులను కిట్‌ల రూపంలో అందించేందుకు అధికారులు సిద్ధం చేయగా నూతనంగా రాష్ట్ర బాధ్యతలు చేపట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాత కిట్లను విద్యార్థులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. పాఠశాలల్లో నూరు శాతం ప్రారంభం రోజునే విద్యాకానుక పంపిణీకి శర వేగంగా మార్పులు జరుగుతున్నాయి. ముగిసిన వేసవి సెలవులతో పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు చిన్నారులు సిద్ధం అవుతూ ఎక్కడో మూలన ఉన్న స్కూల్ బ్యాగ్‌లను సైతం బయటకు తీసి దులిపే కార్యక్రమంలో ఉన్నారు. దివిసీమలో కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు సమస్యలు స్వాగతం పలుకుతున్నాయి. పాఠశాలల్లో సమస్యలతో విద్యార్థులు గత సంవత్సరాలు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రైవేటు పాఠశాలలతో పాటు కొన్ని ప్రభుత్వ పాఠశాలలు కూడా మౌళిక అవసరాలైన ఆట స్థలం, మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు గురౌతున్నారు. ప్రైవేటు పాఠశాలల బస్సులు ఫిట్‌నెస్ లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి విద్యాశాఖ అధికారులు ఫిట్‌నెస్ లేని బస్సులపై ప్రైవేటు పాఠశాలల్లోని దోపిడికి అడ్డుకట్ట వేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌళిక సదుపాయాలను కల్పించాలని కోరుతున్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజుల సమస్య రాజ్యమేలుతుండగా విద్యార్థులకు సంబంధించి అన్నీ వసతులను పాఠశాలల్లోని కొనుగోలు చేయాలంటూ తల్లిదండ్రులపై వత్తిడి చేస్తున్న తరుణంలో ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణ మాత్రం కొరవడిందనే చెప్పవచ్చు. పలు విద్యార్థి సంఘాలు, నేతలు గత 3 సంవత్సరాలుగా ఈ విషయాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికి మండల స్థాయి అధికారులు హజామాయిషీ మాత్రం మచ్చుకైన కనిపించడం లేదు. ఈ నూతన విద్యా సంవత్సరంలోనైన, ప్రైవేటు పాఠశాలలపై దృష్టి సారించి కళ్లెం వేస్తారో లేదో అనేది విద్యార్థుల తల్లిదండ్రులు ఎదురుచూస్తున్నారు.

ఈ విద్యా సంవత్సరంలోనైనా విద్యార్థుల కొరత తీరేనా?

విశాలాంధ్ర-కూచిపూడి : నేటి నుంచి ప్రారంభమయ్యే పాఠశాలల్లో కొన్నింటిలో విద్యార్థుల సమస్య పట్టిపీడిస్తోంది. గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి హయాంలో భౌతిక, మౌలిక వసరులపై దృష్టి సారించినా విద్యార్థుల కొరత ఏర్పడడంతో ఆ పాఠశాలలు మూసివేసే యోచనలో ఉన్నట్లు సమాచారం!!. ఈ స్థితిలో పలు సమస్యలతో 2024-25 విద్యా సంవత్సరం స్వాగతం పలుకుతోంది. ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలల్లోని3,4,5 తరగతులను సమీపంలోని జిల్లా పరిషత్ హై స్కూల్సో విలీనం చేయడంతో కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. దీనితో ఆ పాఠశాలలో మూసివేసే స్థితికి చేరుకొంటున్నాయంటేదానికి గత పాలకుల నిర్లక్ష్య వైఖరేనని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈఏడాది ఏప్రిల్ 23 నాటికి పాఠశాలలు ముగిసే సమయానికిచినముత్తేవి (రెగ్యులర్) ఎంపీ ఎలిమెంటరీ పాఠశాలలో ఐదుగురు, అవురుపూడి (ఏ ఏ) పాఠశాలలో నలుగురు, నిడుమోలు లాకు పాఠశాలలో ముగ్గురు, నిడుమోలు శివారు వీరాయిలంక ఎలిమెంటరీ పాఠశాలలో ఆరుగురు, కాజ శివారు ఎం ఎం పల్లె ఎలిమెంటరీ పాఠశాల లో 8 మంది పిల్లలతో కొనసాగాయి.. ఆయా ప్రాంతాలలో బడికి వెళ్లే బడి ఈడుపిల్లలు లేకపోవడమే అందుకు కారణం అని విద్యాశాఖ అధికారుల సర్వేలో తేలింది. గురువారం నుంచి ప్రారంభమయ్యే పాఠశాలల్లో కొన్నింటికి విద్యార్థుల కొరత సవాలుగా మారనుంది. వీటిపై కొత్తగా కొలువు తీరిన ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచిచూడాల్సిందే నాని పరిశీలకులు పేర్కొంటున్నారు.

రేపల్లె తీర ప్రాంత అభివృద్ధి ప్రదాత 'అనగాని'

◆ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం
◆ అభివృద్ధి ప్రదాతకు దక్కిన మంత్రి పదవి
◆ నియోజకవర్గం ప్రజలు హర్షాతిరేకం
◆ బాణా సంచి పేల్చి సంబరాలు, మిఠాయిలు పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె తీర ప్రాంత అభివృద్ధి ప్రదాత శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ మూడోసారి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించి బుధవారం రాష్ట్ర మంత్రిగా సత్యప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నెల 4వ తేదీన జరిగిన ఎన్నికల ఓట్ల లెక్కింపులో జనసేన, బీజేపీ, ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా రేపల్లె నియోజకవర్గం నుండి మూడోసారి పోటీ చేసిన సత్యప్రసాద్ వైసీపీ అభ్యర్థి డాక్టర్ ఈపూరు గణేష్‌పై 40 వేల 18 ఓట్ల అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. 2014-2019 సార్వత్రిక ఎన్నికల్లో అనగాని ఎమ్మెల్యేగా ఎన్నికై కొనసాగుతున్నారు. తరాలు మారిన నియోజకవర్గ అభివృద్ధి పనులు ఎక్కడకక్కడే మిగిలిపోతూ వచ్చెయ్ రాష్ట్ర విభజన అనంతరం 2014 సాధారణ ఎన్నికల్లో శాసనసభ్యుడిగా ఎన్నికైన అనగాని సత్యప్రసాద్ అభివృద్ధిని పరుగులు పెట్టించారు. సుమారు 2500 కోట్ల నిధులతో రేపల్లె నియోజకవర్గం వ్యాప్తంగా రోడ్ల నిర్మాణంతో పాటు త్రాగునీరు ప్రాజెక్టులు, స్మశాన వాటికలు, ఆధునికరం పనులు లాంటివి ఎన్నో చేపట్టడం ద్వారా నియోజకవర్గ రూపురేఖలు ఆయన హయాంలోనే మార్చివేశారు. కృష్ణ ఉభయ గుంటూరు జిల్లాల మధ్య రవాణా సౌకర్యం మెరుగు పరిచేందుకు అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 71 కోట్ల రూపాయల నిధులతో పెనుమూడి-పులిగడ్డ వారధి నిర్మించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే రేపల్లె పట్టణాన్ని 150 కోట్ల నిధులు వ్యయంతో అభివృద్ధి చేశారు. పార్కులు, పాఠశాలలు, మురుగు కాలువలు, తాగునీటి వసతి, 30 పడగల ఆసుపత్రిగా, అభివృద్ధి చేశారు. అన్నా క్యాంటీన్, రోడ్ల నిర్మాణాలు, టిడ్కో గృహాలు, సీఎం రిలీఫ్ ఫండ్, ఇప్పించడంలోను, పుష్కరాల సమయాల్లో భక్తుల నిత్యా అన్నదానం లాంటి పలు కార్యక్రమాలు చేశారు. తన సంపాదన ప్రజలకే అంకితమని ఇటీవల ఆయన ప్రకటించుకున్నారు. ప్రజల నాడి పట్టుకుని నీరాజనాలు అందుకుంటున్నారంటూ ఆ పార్టీ నాయకులు, ప్రజలు చెప్పుకుంటున్నారు. పార్టీల ప్రమేయం లేకుండా ప్రజల హృదయాలలో అనగాని చెరగని ముద్ర వేసుకుని 2024 అసెంబ్లీ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో ఘనవిజయం సాధించారు. 14 మంది అభ్యర్థులు నియోజవర్గం నుండి పోటీ చేసినప్పటికీ ప్రధానమైన పోటీ టీడీపీ, వైసీపీ, పార్టీల మధ్యనే జరిగింది. ఈ ఎన్నికలలో జనసేన, బిజెపి, ఉమ్మడి టీడీపీ అభ్యర్థిగా అనగాని మూడోసారి విజయం సాధించారు. ఈ సందర్భంగా రేపల్లె నియోజకవర్గంలోని టీడీపీ తెలుగు యువత, తెలుగు మహిళ, వివిధ అనుబంధ విభాగాల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి, నాయకులు అనుబంధ విభాగాల ప్రతినిధులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అనగాని సత్యప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. అనగానితోనే రేపల్లె నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని నియోజకవర్గ ప్రజలు భావించి ఈ ఎన్నికలలో తిరిగి మూడోసారి అనగానికే పట్టం కట్టడం విశేషం. ఇది ఇలా ఉండగా బుధవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రిగా అనగాని సత్యప్రసాద్ ప్రమాణ స్వీకారం చేశారు.

చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన అధికారులు

విశాలాంధ్ర - చీరాల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, మంత్రుల ప్రమాణ స్వీకారాన్ని చీరాల పట్టణంలోని ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో ప్రత్యక్ష ప్రసారం చీరాల మునిసిపల్ కమిషనర్ చక్రవర్తి అధ్యక్షతన నిర్వహించారు. ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయడం ద్వారా అధికారులు, కౌన్సిలర్ల స్క్రీన్ ద్వారా ప్రత్యక్షంగా ప్రసారాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, మునిసిపల్ సిబ్బంది కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్త దేవమణి మృతి

విశాలాంధ్ర - రేపల్లె : అంగన్వాడీ కార్యకర్త అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. రేపల్లె రూరల్ మండలం బేతపూడి అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌గా పనిచేస్తున్న జె.దేవమణి (59) అనారోగ్యంతో గుంటూరులోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. దేవమణి మృతదేహాన్ని బుధవారం స్వగ్రామమైన బేతపూడి (జెఎల్బిరోడ్లోని) ఇంటికి తీసుకువచ్చిన విషయం తెలుసుకున్న అంగన్వాడీ వర్కర్స్, అండ్ హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు జి. నాగమల్లేశ్వరమ్మ, పి.నాగాంజనేయులు, వై.కనకదుర్గ, విజయలక్ష్మి, అనూష మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగమల్లేశ్వరమ్మ మాట్లాడుతూ దేవమణికి ప్రభుత్వం నుంచి రావల్సిన ఆర్థిక సహాయాన్ని తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. మృతురాలు దేవమణి అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ నిర్వహించే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వారని ఆమె చెప్పారు.

- సీపీఐ సంతాపం : బేతపూడి అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తున్న దేవమణి అకాల మరణం ఏఐటీయుసీకి తీరనిలోటని ఏఐటీయూసీ రేపల్లె ఏరియా గౌరవ అధ్యక్షులు, సీపీఐ ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు.

అంబరాన్ని అంటిన సంబరాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీలతో కూడిన కూటమి మంత్రివర్గం కొలువు దీరుతున్న వేళ చీరాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, మేజర్ పంచాయితీలయిన ఈపురుపాలెం, రామకృష్ణాపురం, దేవాంగపురి గ్రామాలలో శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటాయి. శ్రేణులు పెద్ద యెత్తున బాణా సంచా కాల్చి, మిఠాయిలు పంచి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జై బాబు నినాదాలతో, డీజే మోతలతో హోరెత్తించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎల్ఈడీ స్క్రీన్‌ల వద్ద ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని చూసి ముగ్ధులయ్యారు. సినీ నటుడు బాలకృష్ణ సోదరి భువనేశ్వరిని ముద్దాడినపుడు, నూతన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గట్టిగా హత్తుకుని అభినందించినపుడు, మెగాస్టార్ చిరంజీవి, ఉపముఖ్యమంత్రి జనసేనాధిపతి పవన్ కళ్యాణ్‌లతో కలిసి ప్రధాని ప్రజలకు అభివాదం చేస్తున్న దృశ్యాలను చూసి ప్రజలు పులకించిపోయారు. ఈ సందర్భంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో పరుగులు పెడుతుందన్న ఆశాభావాన్ని శ్రేణులు వ్యక్తం చేశాయి. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో చీరాల ఎంపీడీఓ కార్యాలయంలో దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా నూతన ప్రభుత్వ ప్రమాణ స్వీకార ఉత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమాల్లో తెలుగు దేశం, భారతీయ జనతా పార్టీ, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భారీ స్క్రీన్‌పై చంద్రబాబు ప్రమాణోత్సవాన్ని తిలకించిన టీడీపీ అభిమానులు

విశాలాంధ్ర-పర్చూరు: రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్డీఏ తీర్మానం చేసిన నారా చంద్రబాబు నాయుడు నాల్గో సారి సీఎంగా ప్రమాణం చేయగా పర్చూరు బొమ్మల సెంటర్, కొల్లా వారి కళ్యాణ మండపంలో బుధవారం భారీ ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రమాణోత్సవాన్ని తిలకించారు. బాణాసంచా కాల్చి సంతోషం వ్యక్తంచేశారు.

ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలతో అలంకరణ

విశాలాంధ్ర-పర్చూరు: చంద్రబాబు నాయుడు ప్రమాణోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. వ్యవసాయ కార్యాలయం, పంచాయతీ కార్యాలయం, గ్రామసచివాలయం తదితర కార్యాలయాను విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు.

టీటీడీ ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర - రేపల్లె : తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రేపల్లె మండలం పోటుమేరక గ్రామంలో శ్రీవాణి ట్రస్ట్ టీటీడీ ఆర్థిక నిధులతో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నాలుగు రోజుల కార్యక్రమాలు మంగళవారం రోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం నుండి శుక్రవారం వరకు నాలుగు రోజులు ఈ కార్యక్రమాలు జరుగుతాయని శుక్రవారం రోజు సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించబడుతుందని ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు తెలియజేశారు. గ్రామంలో గోవింద నామాలతో శోభాయాత్ర అనంతరం టీటీడీ ఉపన్యాసకురాలు బూర్లె అరుణకుమారిచే అనంతరం భజన సంకీర్తన జరిగాయి. ఈ సందర్భంగా అరుణకుమారి గారు మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని పూజించటం వల్ల సకల సౌభాగ్యాలు కలుగుతాయని రామాయణం శ్రీరాముడు మనకి ఆదర్శమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పేరం కోటేశ్వరరావు, రేపల్లె చెంచయ్య, బొల్లిముంత సుందరామిరెడ్డి, శ్రీకృష్ణ రేపల్లె బసవపున్నయ్య, కట్టా మహేష్, సుబ్బయ్య, గరికపాటి లీల, కాగితాల పున్నమ్మ, నంబూరి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎం ప్రమాణస్వీకారాన్ని వీక్షించిన ప్రజలు

విశాలాంధ్ర - కర్లపాలెం : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకార వేడుకల వీక్షణ కోసం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో లైవ్ టెలికాస్ట్ ఏర్పాటు చేశారు. మహిళా సంఘాలు హాజరైన వీక్షించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ మహిళా సంఘాలు ఏర్పాటు నారా చంద్రబాబు నాయుడు ఏర్పాటు చేశారని మహిళల అవసరాలు తెలిసిన మహిళా పక్షపాతి అయిన వారు మహిళలకు పెద్దపీటం వేస్తారని ఆశిస్తూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ఎమ్మార్వో నిర్మలానంద బాబా, ఎంపీడీవో నేతాజీ, ఈవోపీఆర్డి ఎలీషా బాబు, ఏపీఎం శ్రీనివాసరెడ్డి, సెక్రెటరీ మోడీ శ్రీనివాసరావు, డి.టి అధిక సంఖ్యలో మహిళా సంఘాలు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారానికి తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర - కర్లపాలెం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారాన్ని పురస్కరించుకుని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో కర్లపాలెం మండలం నుండి గన్నవరం ఎయిర్ పోర్టు, కేసరపల్లి సమీపంలో చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చూసేందుకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు తరలి వెళ్లారు.

లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాపట్లలో మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిఎల్ఎం లేబర్ ఆఫీసర్ ,ఐసిడిఎస్ సిబ్బంది, ఉమెన్ అండ్ చైల్డ్ డిపార్ట్మెంట్, కోర్టు వారు పేరా లీగల్ వాలంటీర్స్ రోజ్ ఎన్జీవో పి.ప్రసాద్ రావు,నల్లమోతు శామ్యూల్ జాన్సన్,కంచర్ల రాజారావు,వివిధ ఎన్జీవోలు పాల్గొన్నారు.

మానవ సంబంధాలు చాటిన 'మనస్వీనీ నాటిక'

విశాలాంధ్ర - చీరాల : డబ్బుకంటే మానవ సంబంధాలు,సామాజిక విలువలు ముఖ్యమని చాటిన మనస్వినీ నాటిక ప్రేక్షకులని ఆలోచింపచేసింది. చీరాల కళాంజలి ఆధ్వర్యంలో స్థానిక గర్ల్స్ హైస్కూల్లో పోలవరపు జగదీశ్వరరావు కళా వేదికలో జరుగుతున్న జాతీయ నాటకొత్సవలలో మనస్విని నాటిక ప్రేక్షకులని అలరించింది. రెండవ నాటిక పక్కింటి మొగుడు ఆద్యంతం హాస్యం ప్రధానంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఏకాంబరేశ్వం రావు,సాంబశివరావు,ఉమ మోహన్,రవికుమార్,వడలి రాధకృష్ణ,వలివేటి మురళీ కృష్ణ,మామిడల రాములు,దరియా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

నరాలశెట్టి ఆధ్వర్యంలో సంబరాలు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకార మహోత్సవంను పురస్కరించుకుని బుధవారం బాపట్ల రథం బజార్‌లో తెలుగుదేశం పార్టీ నాయకుడు నరాలశెట్టి ప్రకాశరావు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి కేక్ కట్ చేసి,మిఠాయిలు,డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీకి సమన్వయకర్త నామన వెంకటశివనారాయణ,బిజెపి నాయకులు కొట్ర రామకృష్ణ,సీనియర్ సిటిజన్స్ బాపట్ల జిల్లా అధ్యక్షులు గండూరి వీరబ్రహ్మం,మామిడాల రామాంజనేయులు,తెలుగుదేశం నాయకులు, బిజెపి నాయకులు,జనసేన నాయకులు,కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పేదలకు మంచినీరు, బెంచీలను ఏర్పాటు చేయాలి

- జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న ఆర్‌కె డయాగ్నోస్టిక్స్ ఏంఆర్ఐ స్కాన్ యాజమాన్యం పేద రోగులకు అవసరమైన మంచి నీరు, బెంచీలను ఏర్పాటు చేయాలనీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ సూచించారు. బుధవారం ఆసుపత్రిలోని ఏంఆర్ఐ స్కాన్ వద్ద రోగులు నేలపై కూర్చుని ఉండటాన్ని ఆయన గమనించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఏంఆర్ఐ స్కాన్ కోసం రోజుకు వందల మంది పరీక్షల కోసం వస్తున్నారని, రోగుల సహాయకులు బెంచీలు ఏర్పాటు చేయకపోవడం వల్ల నేలపై కూర్చోవడం బాధాకరంగా ఉందన్నారు. వెంటనే ఆ ప్రాంతంలో బెంచీలను ఏర్పాటు చేయడమే కాకుండా మంచినీటి వసతి కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ విషయాన్నీ సంస్థ ప్రతినిధులకు చెప్పాలని సిబ్బందికి ఆయన ఆదేశించారు. ప్రతిరోజూ స్కాన్ పరీక్షలు వంద చేస్తుండటం వల్ల ఒక్కొక్కసారి పరికరం మరమ్మ తులకు గురవుతున్నదని, ఒక్కొక్కసారి అర్ధరాత్రి సమయంలో ఏఆర్ఐకు రమ్మని చెప్పడం భావ్యం కాదని, గతంలో ఏంఆర్ఐ స్కాన్ సమీపంలో వృధా నీరు కారిపోవడం వల్ల ఆ ప్రాంతమంతా చిత్తడి చిత్తడిగా మారిందని, సిబ్బంది కష్టపడి వృధా నీరు రాకుండా జాగ్రత్తలు తీసుకున్నారని ఏంఆర్ఐ స్కాన్ వద్ద రోగులు వారి సహాయకులు సహకరించాలని కోరారు. దానివల్ల స్కాన్ లు ఎక్కువగా చేసేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఏంఆర్ఐ స్కాన్ చేయించుకోవాలంటే ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.4 వేల నుంచి రూ.8 వేల రూపాయలు తీసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. ఈ ఆసుపత్రిలో ఏంఆర్ఐ స్కాన్ పరీక్షలు ఉచితంగా చేస్తారని, ఎవరు కూడా రూపాయి చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇంక్రిమెంట్ ఇవ్వాలి

- ఏపీ జీఈఎ జిల్లా అధ్యక్షులు చాంద్‌బాషా విజ్ఞప్తి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 2020 పీఆర్సీలో ఉద్యోగులకు ప్రభుత్వం మోసపూరిత హామీ వలన ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లందరూ ఆర్థికంగా నష్టపోయారని, తిరిగి ఆ నష్టాన్ని భర్తీ చేయుటకు ఒక ఇంక్రిమెంట్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం (ఏపీ జీఈఎ) గుంటూరు జిల్లా అధ్యక్షులు సయ్యద్ చాంద్‌బాషా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజ్ఞప్తి చేశారు. స్థానిక ఏపీ జీఈఎ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ లోకాన్ని, ఉద్యోగ సంఘాల నాయకులను ఇబ్బంది పెట్టి మోసపూరిత హామీలు ఇవ్వడం వలన చంద్రబాబు నాయుడు మరలా సీఎం అవ్వాలని ఉద్యోగులు కోరుకున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగులకు మంచి పీఆర్సీ, ఐఆర్, డీఏ, పెండింగ్ బకాయిలను విడుదల చేసి ఉద్యోగులను ప్రాధాన్యత వర్గంగా గుర్తించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కెవియస్ శివారెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరిముల్లా షాఖాదరి, నగరశాఖ ఆర్గనైజింగ్ కార్యదర్శి పెద రత్తయ్య, నగర కోశాధికారి ముప్వ శ్రీనివాసరావు, జాన్ పాల్గొన్నారు.

మంత్రివర్గంలో గుంటూరు జిల్లాకు పెద్దపీట

విశాలాంధ్ర-గుంటూరు : అమరావతి రాజధాని ప్రాంతంలోని గుంటూరు జిల్లాకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన మంత్రివర్గంలో పెద్దపీట వేశారు. ఒకపక్క ముఖ్యమంత్రి చంద్రబాబు రాజధాని అమరావతి నుండి పాలన సాగించనుండగా మంగళగిరి నియోజకవర్గ నుండి అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన లోకేష్ కు, జనసేన పార్టీ తరపున తెనాలి నుండి విజయం సాధించిన నాదెండ్ల మనోహర్ లకు మంత్రివర్గంలో స్థానం లభించింది. నాదెండ్ల మనోహర్ కు రెవెన్యూ శాఖ, నారా లోకేష్ కు పంచాయతీరాజ్, ఐటీ శాఖలను కేటాయించే అవకాశం ఉందని విశ్వసనీయ సమాచారం. మరోవైపు ముఖ్యమంత్రి సైతం తన వద్ద కీలక మంత్రి పదవులను ఉంచుకునే అవకాశం ఉంది. దీంతో మంత్రివర్గంలో రాజధాని ప్రాంతమైన గుంటూరు జిల్లాకు ప్రాధాన్యత కల్పించినట్లు తెలుస్తుంది. గత ఐదేళ్లుగా అభివృద్ధికి దూరమైన గుంటూరు జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను పరుగులు పెట్టించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచిస్తున్నట్లు తెలుస్తుంది.

గొట్టిపాటి, అనగానికి ఎమ్మెల్యే వేగేశన శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల : రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన జిల్లాలోని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమర్, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్‌లకు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ శుభాకాంక్ష లు తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గంలో జిల్లా నుంచి ఇరువు రు ప్రాతినిధ్య వహించటం శుభపరిణామం అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గొట్టిపాటి అనగాని సహకారంతో జిల్లా ఎమ్మెల్యేల సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఎమ్మెల్యే వేగేశన ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రమాణ స్వీకారానికి తరలిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-తాడికొండ : విజయవాడ సమీపంలోని కేసరి పల్లెలో టిడిపి అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారానికి మండలంలోని టిడిపి శ్రేణులు బుధవారం తరలి వెళ్లారు. ఉదయం నుండి టిడిపి నాయకులు ,కార్యకర్తలు బస్సులు ,కారులు, ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా ప్రమాణ స్వీకారానికి వెళ్లారు. టిడిపి నాయకులు ,కార్యకర్తలు ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు.

ధూళిపాళ్ళకు నిరాశ

విశాలాంధ్ర-పొన్నూరు : తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్‌లో పొన్నూరు ఎమ్మెల్యే ధూళి పాళ్ల నరేంద్రకు నిరాసే మిగిలింది. 1994, 99, 2004, 09, 14, 24 6 సార్లు విజయాలు సాధించి సీనియర్ జాబితాలో చేరిన నరేంద్రకు బుధవారం రాష్ట్ర మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో చోటు దక్కలేదు. దీంతో నియోజకవర్గ స్థాయి తెదేపా శ్రేణులు అసం తృప్తితో ఉండి సోషల్ మీడియా వేదికగా పార్టీపై తీవ్ర అసంతృప్తి గుప్పిస్తున్నారు. ఏదేమైన వేసి చూడాల్సిందే.

విద్యుత్ కార్మిక సంఘం సంబరాలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ముఖ్యమంత్రిగా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, సహచర మంత్రివర్యులు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గుంటూరు తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక గుంటూరు విద్యుత్ భవనంలోని సూపరింటెండెంట్ కార్యాలయం నందు ఉన్న దివంగత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున బాణ సంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. అనంతరం విద్యుత్ కార్మిక సంఘ నాయకులు అర్లయ్య, ప్రసాద్‌లు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు రాబోయే రోజుల్లో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. తెలుగునాడు విద్యుత్ కార్మిక సంఘం తరుపున ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉమా మహేశ్వరరావు, రెడ్డి శ్రీను, కావూరి శ్రీను, కసుకుర్తి సురేష్, మేడసాని బ్రహ్మయ్య, అశోక్, సీతారామయ్య, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లాకు మంత్రివర్గంలో మొండిచెయ్యి

◈ఎన్నికల్లో ప్రాణాలొడ్డి వైసీపీ దాడులను ఎదుర్కొన్న టీడీపీ నాయకులు

◈ జిల్లాలో గెలిచిన సీనియర్లను సైతం పరిగణలోకి తీసుకోని చంద్రబాబు

◈ నైరాశ్యంలో టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పడిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రివర్గంలో పల్నాడు జిల్లాకు మొండి చెయ్యి ఎదురయింది. వెనుకబడిన పల్నాడు జిల్లాకు మంత్రివర్గంలో స్థానం లభించలేదు. నరసరావుపేట పార్లమెంటుతో సహా ఏడు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు ఘనవిజయం సాధించారు. జిల్లా నుండి గెలుపొందిన సీనియర్లను సైతం చంద్రబాబు నాయుడు పరిగణలోకి తీసుకోకపోవడంతో టీడీపీ శ్రేణుల్లో నైరాశ్యం నెలకొంది. గత 2019 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలుకావడంతో పల్నాడు ప్రాంతంలోని గ్రామాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల దాడులు, వేధింపులతో టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఇళ్లు, పొలాలను బీళ్ళు పెట్టి ఊళ్లు వదిలి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు. ఐదేళ్ల పాటు వనవాసం చేసి సార్వత్రిక ఎన్నికల సందర్భంగా గ్రామాలకు చేరుకుని ఎన్నికల్లో పాల్గొన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా పల్నాడులో టీడీపీ శ్రేణులపై పెద్ద ఎత్తున దాడులు, గొడవలు జరిగాయి. పలువురు నాయకులకు, మహిళలకు తలలు పగిలి రక్తం ఏరులైపారింది. పల్నాడులో జరిగిన దాడులపై భారత ఎన్నికల సంఘం స్పందించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'సిట్'ను ఏర్పాటు చేసి విచారణ చేపట్టింది. కలెక్టర్, ఎస్పీ, డీఎస్పీలు, సిఐలపై సస్పెన్షన్ వేటు వేసింది. ఎన్నికల సందర్భంగా పల్నాడులో జరిగిన గొడవలు జాతీయ స్థాయిలో సంచలనం కలిగించాయి. గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పల్నాడు జిల్లాకు చెందిన విడుదల రజిని, అంబటి రాంబాబులకు మంత్రి పదవులు దక్కాయి. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి ప్రభుత్వ చీఫ్ విప్ పదవి లభించింది. దీంతో ఎన్నికల ముందు, ఎన్నికల అనంతరం జిల్లాలో వైసీపీ శ్రేణులు రెచ్చిపోయి దౌర్జన్యాలు, అక్రమాలు, అవినీతి కార్యక్రమాలతో పాటు టీడీపీ శ్రేణులపై దాడులకు పాల్పడ్డారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వంలో పల్నాడు జిల్లాకు మంత్రి పదవి లభిస్తుందని, తమ బాధలను చెప్పుకొనేందుకు జిల్లాలో మంత్రి అందుబాటులో ఉంటారని టీడీపీ శ్రేణులు ఆశగా ఎదురు చూశారు. జిల్లా నుండి విజయం సాధించిన మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణకు, ఉమ్మడి గుంటూరు జిల్లాలో టీడీపీ అధ్యక్షునిగా, పార్టీ కష్టకాలంలో కార్యకర్తలు అండగా నిలిచిన జీవి ఆంజనేయులకు, పల్నాడులో వైసీపీ ఆగడాలకు అడ్డుకట్ట వేసిన జూలకంటి బ్రహ్మారెడ్డిలలో ఒకరికి ఖచ్చితంగా మంత్రివర్గంలో స్థానం లభిస్తుందని టీడీపీ నాయకులు ఎదురు చూశారు. నూతన మంత్రివర్గంలో పల్నాడు జిల్లాకు స్థానం లభించకపోవడంతో ఆశావాహులు నిరాశ చెందగా పార్టీ శ్రేణుల్లో నైరాస్యం నెలకొంది. మంత్రివర్గ విస్తరణలోనైనా పల్నాడుకు స్థానం లభిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ఆశిస్తున్నారు.

తెలుగు యువత ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-తుళ్ళూరు : అమరావతి రాజధాని ప్రాంతమైన తుళ్లూరులో తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం బుధవారం జరిగింది. ప్రమాణ స్వీకారానికి వచ్చి వెళ్లే వారికి ఇబ్బంది లేకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పూరి నరేష్ చౌదరి, రాష్ట్ర సహాయ కార్యదర్శి దానినేని శ్రీనివాసరావు, తుళ్లూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాటా అప్పారావు, పువ్వాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిలో రైతుల సంబరాలు :

రాజధాని ప్రాంతమైన అమరావతి రైతులు, మహిళలు సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో టీడీపీ రైతు జెండాలు చేతబూని రోడ్డుపైకి వచ్చి సంబరాల్లో మునిగిపోయారు. రైతు శిబిరాల్లో ఎస్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకారం లైవ్ కార్యక్రమాన్ని వీక్షించారు. జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన ముగిసిందని నినాదాలు చేశారు. అమరావతి రైతుల పాదయాత్రలో భాగమైన రైతు ప్రచార రథం కలియుగ వెంకటేశ్వర స్వామి వారి రథం తో సాయంత్రం ఐదు గంటలకు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు.

విద్యార్థులకు కిట్లు పంపిణీ

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక బీసీ కాలనీలో గల మండల విద్యావనరుల కేంద్రంలో బుధవారం మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యా శాఖాధికారులు వై.యేసుబాబు, డి.బ్రహ్మేశ్వర రావులు మాట్లాడుతూ మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలు ఈ నెల 13న పునఃప్రారంభం కానున్నాయని అన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో మొత్తం 4399 మంది విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ వచ్చినాయని అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రానికి వచ్చిన వీటిని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు సరఫరా చేసినట్లు చెప్పారు. మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

వర్శిటీకి సెలవులు పొడిగింపు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయానికి అనుబంధ కళాశాలలకు వేసవి సెలవులను పొడిగిస్తూ వర్సిటీ అధికారులు నిర్ణయం తీసుకున్నారు. వర్సిటీ కళాశాలలు, బాలబాలికల వసతిగృహాలను సిద్ధం చేస్తున్నారు. వాటి దృష్ట్యా ఈ నెల 18 నుంచి కళాశాలలో ప్రారంభించాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.కరణ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రభుత్వ పథకాల పేర్లు మార్చాలి

- జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆంధ్రప్రదేశ్‌లో గత ఐదు సంవత్సరాల కాలంలో జగనన్న లాంటి బ్రతికి ఉన్న వారి పేర్లతో ఉన్న పథకాల పేర్లను మార్చాలని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తెలిపారు. అవసరమైతే అమరులైన మహనీయుల పేర్లను పెట్టాలని, నూతన మంత్రివర్గ కూర్పు అన్ని ప్రాంతాల, కులాల, మతాలకు ప్రాతినిధ్యం వహిస్తూ మంచి టీం ను నారా చంద్రబాబు నాయుడు ఎంపిక చేశారని తెలిపారు. వైకాపా పాలనలో ప్రచార పిచ్చి పరాకాష్టకు చేరిందని, అరాచక పాలన, అభివృద్ధి నిరోధక పాలనను ఓటర్లు కసితో తిరస్కరించారన్నారు. గత ప్రభుత్వ అవినీతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని, తద్వారా భవిష్యత్తులో రాజకీయ, అధికార అవినీతిలకు ఆస్కారం లేకుండా చేయాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఓటర్లు సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలన్నారు. ప్రతీకార చర్యలుండరాదని, ఉపాధి ఉద్యోగ అవకాశాలు పెరగాలని కోరుకున్నారని వివరించారు. బూతులు మాట్లాడే నేతలను, అరాచక, అవినీతి శక్తులను ప్రజలు ఓడించారని, ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా చెల్లించి అన్ని అవసరమైన పథకాలను అమలు చేయాలన్నారు. ఎన్డీయేలో భాగస్వామిగా ఉండటం వలన రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవడానికి కృషి జరగాలన్నారు. రాజధాని విషయంలో మూడు ముక్కల ఆటను ప్రజలు తిరస్కరించారని, అన్ని ప్రాంతాల సమ అభివృద్ధికి కృషి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. విధ్వంసాలు, కక్ష సాధింపు చర్యలుండవని, తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామన్నారు. జనసేన నేత పవన్ కళ్యాణ్, నారా చంద్రబాబు నాయుడు ప్రకటించడాన్ని గమనించి స్థానిక నేతలు ప్రతీకార చర్యలకు, దాడులకు ఆస్కారం ఇవ్వరాదని లక్ష్మణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎన్డీయే కూటమి ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-దుర్గి : మండల పరిధిలోని ముటుకూరు గ్రామంలోని ఎస్సీ(మాదిగ) కాలనీలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు కుక్కమూడి ప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నా టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల శాసనసభ్యులు బ్రహ్మానంద రెడ్డి, ఎన్డీయే కూటమి శాసనసభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. అలాగే దళిత బహుజన సంక్షేమ సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షులు, అంబేద్కర్ వాది దళిత బహుజన, బడుగు బలహీన వర్గాల నాయ కుడు కుక్కమూడి ప్రసాద్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు లింగ బ్రహ్మయ్య దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం, రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ ముటుకూరు ఏఈఎల్‌సి చర్చి పాస్టర్ రెవరెండ్ పేరుపోగు ఏసురత్నం మాట్లాడారు. టీడీపీ నాయకులు లింగా బ్రహ్మయ్య దొండపాటి చెన్నయ్య,

దొండపాటి అనంతరామయ్య, లింగా సాంబయ్య, జనసేన పార్టీ దుర్గి మండల అధ్యక్షులు తోటకూర శ్రీను, నర్రా సుబ్బారావు, దొండపాటి అచ్చయ్య, మాచర్ల యోహాను, మాచర్ల దేవదానం, మాచర్ల ప్రసాదు, మాచర్ల లోకయ్య మాచర్ల సామేలు, మాచర్ల రవీంద్రబాబు, పులిమెల అబ్రహం, కుక్కమూడి కోటేశ్వరరావు, కుక్కమూడి ఏసోబు, కుక్కమూడి బద్రి,బోనిగే రమేష్ బాబు, మాచర్ల వెంకటరామయ్య, మాచర్ల సామలు, మాచర్ల ఇశ్రాయేలు, తదితరులు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

101 కొబ్బరికాయలు కొట్టిన ఉమ్మడి కూటమి శ్రేణులు

విశాలాంధ్ర-దుర్గి : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం, మహాశక్తి పీఠం అడిగోప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మి అమ్మవారికి దుర్గికీ చెందిన సొసైటీ మాజీ ప్రెసిడెంట్ భీమా ఎర్ర శేషయ్య కుమారుడు పుల్లయ్య ఆధ్వర్యంలో గ్రామ ఉమ్మడి కూటమి శ్రేణులు బుధవారం 101 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. రాష్ట్ర ఉమ్మడి కూటమి అధినేతలు నారా చంద్రబాబునాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్, దగ్గుపాటి పురంధేశ్వరి, మాచర్ల నియోజకవర్గ ఉమ్మడి కూటమి టీడీపీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డికీ, నర్సరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలుకు హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి కూటమి నాయకులు అత్యంత భారీ మెజారిటీలతో అఖండ విజయం సాధించడంతో ఈ కార్యక్రమాన్ని వారు తలపెట్టారు. ఈ కార్యక్రమంలో భీమా వెంకటేశ్వర్లు, భీమా రామకృష్ణ, ఆరే నీలేంద్ర, కొంగల మణికంఠ, వల్లెబోయిన రాజు, నక్క పవన్ తేజ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో టీడీపీ సంబరాలు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి నియోజకవర్గంలో అత్యధిక మేజార్టీతో గెలుపొంది నేడు ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులుగా నారా లోకేష్ ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా బుధవారం మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో ఘనంగా సంబరాలు నిర్వహించారు. టీడీపీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో స్వీట్లు పంచి, బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా నారా లోకేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని పలు చోట్ల బిగ్ స్క్రీన్లు ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని ప్రజలు తిలకించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గోవాడ దుర్గారావు, గాజులు శ్రీనివాసరావు, గుంటి నాగరాజు, ఆకురాతి నాగేంద్ర, జొన్నాదుల బాలకృష్ణ, మన్నవ అశోక్, కొప్పుల మధుబాబు, వెలగపాటి విలియం, షేక్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి 'అనగాని'కి అభినందనలు

విశాలాంధ్ర - రేపల్లె : రాష్ట్ర మంత్రిగా అనగాని సత్యప్రసాద్ ప్రమాణస్వీకారం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రేపల్లె రాజ్యలక్ష్మి థియేటర్ సెంటర్లో తెలుగుదేశం,జనసేన,బిజెపి,నాయకులతోపాటు అనగాని యువసేన ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ర్యాలీగా వెళ్లి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.రేపల్లె ప్రాంత అభివృద్ధి అనగానితోనే సాధ్యమని వారు పేర్కొంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో రాష్ట్ర మంత్రిగా సత్య ప్రసాద్ రేపల్లె నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో గతంలో కన్నా మిన్నగా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందుతారని వారు ఈ సందర్భంగా అన్నారు. కూటమి విజయంతో జూన్ 4న అత్యధిక మెజార్టీతో సత్య ప్రసాద్ విజయం సాధించడం జూన్ 12న రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం రేపల్లె నియోజకవర్గం ప్రజలకు శుభపరిణామమని టీడీపీ సీనియర్ నాయకులు జీవి నాగేశ్వరరావు,జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసం శెట్టి మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జీవి నాగేశ్వరరావు,ఆరాధ్యుల శ్రీనివాసరావు,తోట కిషోర్,పి. గోపి,ఎం.సాయి,ప్రేమ లతా చార్లెస్,పోతురాజు,అగస్త్యేశ్వర శాస్త్రి,జనసేన నాయకులు పాల్గొన్నారు.

మణికేశ్వరంలో టీడీపీ నేతలు సంబరాలు

విశాలాంధ్ర - అద్దంకి : మండలంలోని మణికేశ్వరం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం కూటమి ప్రభుత్వ ప్రమాణ స్వీకార సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ముఖ్యమంత్రిగా చంద్రబాబు,రాష్ట్ర మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ ప్రమాణ స్వీకారం చేసిన నేపథ్యంలో పార్టీ శ్రేణులు జెండాలు చేత బూని నాలుగు రోడ్ల కూడలిలో స్థానిక రైతు భరోసా కేంద్రం ఆవరణలో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాల్లో మునిగిపోయారు.స్థానిక సొసైటీ భవనంలో ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసి ప్రమాణ స్వీకార మహోత్సవ ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని వీక్షించారు. జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన ముగిసిందని నినాదాలు చేశారు.

తైక్వాండో పోటీల్లో చీరాల విద్యార్థులు ప్రతిభ

విశాలాంధ్ర - చీరాల : రేపల్లెలోని బోధిధర్మ టైక్వాండో అకాడమీ నిర్వహించిన స్టేట్ టోర్నమెంట్లో చీరాలకు చెందిన ఆవుల యశ్వంత్ జూనియర్ పూంసే విభాగంలో స్టేట్ గోల్డ్ మెడల్,ఆవుల సుశాంత్ కళ్యాణ్ జూనియర్ ఫెయిర్ గోల్డ్ మెడల్ సాధించారు. ఈ గెలుపుకు కారణమైన కోచ్ శాంతి వరప్రసాద్‌కి లార్డ్స్ సంస్థ సభ్యులు ధన్యవాదాలు తెలుపుతూ కృషి ఉంటే ఎన్ని అవంతరాలైన అధిగమించవచ్చని జూన్‌లో ఒడిస్సాలో జరిగే నేషనల్స్‌కి ఇరువురు కూడా ఎంపిక అయ్యారు. ఏ.ఝాన్సీ, ఏ.రాజ్ కుమార్,అనూష,హేమంత్,టి.శ్రీనివాస్, మల్లేశ్వరి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

బీసీ గురుకుల ప్రవేశ పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పు

విశాలాంధ్ర - నిజాంపట్నం : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాలల్లో మిగులు సీట్లకు జరగనున్న ప్రవేశ పరీక్ష తేదీల్లో స్వల్ప మార్పు జరిగినట్లు నిజాంపట్నం మహాత్మా జ్యోతిభాపూలే బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వై.నాగమల్లేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.6,8 తరగతులకు జరుగు పరీక్ష ఈ నెల 20న,7,9 తరగతులకు జరుగు పరీక్ష 21న జరగనుందని తెలి పారు. పరీక్ష మధ్యాహ్నం 3 నుంచి 5.30 గంటల వరకు జరుగుతుందని చెప్పారు. దరఖాస్తుదారులు గమనించాలని ఆయన సూచించారు.

'గొట్టిపాటి'కి మంత్రి పదవి.. మురిసిన అద్దంకి

- అభివృద్ధి ఆయన నైజం
- విశ్వసనీయతకు నిలువుటద్దం
- గొట్టిపాటి రవికుమార్‌కు ప్రశంసలు వెల్లువ

విశాలాంధ్ర - అద్దంకి : 5వ సారి అద్దంకి ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ అఖండ మెజారిటీతో గెలుపొందటం,ఆ తర్వాత చంద్రబాబు మంత్రివర్గంలో స్థానం లభించడంతో అద్దంకి సీమ మురిసిపోయింది.పార్టీపై ఆయనకు ఉన్న విశ్వసనీయత,ఎంచుకున్న విధానం పట్ల అంకితభావం, దార్శనికత కలిగి ఉండడంలో గొట్టిపాటికి తనకు తానే సాటి,విధ్వంసకర పాలన అనంతరం మార్పు ఆశించిన ప్రజలు ఎన్డీఏ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వాన్ని విశేషంగా ఆదరించారు.ప్రత్యేకించి అద్దంకి నియోజకవర్గాన్ని ఉమ్మడి ప్రకాశం జిల్లాలో యధావిధిగా భాగస్వామ్యం చేస్తామంటూ ఎమ్మెల్యే రవికుమార్ నియోజకవర్గ ప్రజలలో ప్రగాఢమైన విశ్వాసాన్ని నింపారనటంలో ఏమాత్రం సందేహం లేదు.అంతేకాకుండా అద్దంకి నియోజకవర్గం అభి వృద్ధి అజెండాగా గొట్టిపాటి ముందుకు సాగుతారంటూ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రజలు పండుగ వాతావరణంతో ఉరిమే ఉత్సాహంతో నూతన ప్రభుత్వాన్ని స్వాగతిస్తున్నారు. గ్రామ గ్రామాన,గ్రామ పంచాయతీ కార్యాలయాలపై విద్యుత్ దీపాల వెలుగులు రాష్ట్రంలో ఇప్పటివరకు అలుముకున్న చీకటిని పారదోలేందుకే అన్నట్లుగా నూతన పాలకులకు స్వాగతం పలుకుతు న్నాయి. ఎన్డీఏ ప్రభుత్వం భారతీయ ఆత్మా అని ప్రకటించిన మోడీ ప్రజల ప్రయోజనాల,ఆకాంక్షలు ముఖ్యమని అభివృద్ధి అజెండాగా ప్రకటించిన చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందంటూ ప్రజలు ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు.ప్రత్యేకించి యువత చంద్రబాబు దార్శనికతను ప్రముఖంగా ప్రస్తావిస్తున్నారు. దేశంలో అమెజాన్ ఫ్లిప్కార్ట్ ప్రజల నిత్య జీవితంలో ఒక భాగమైపోయాయి.కానీ రెండు దశాబ్దాల క్రితం ఈ కామర్స్ గురించి కనీస అవగాహన లేని కాలంలో చంద్రబాబు దుబాయ్‌లో ఈ కామర్స్ కేంద్రంగా పురుడు పోసుకుంటున్న ఇంటర్నెట్ సిటిని పర్యటిస్తానని ప్రకటించడం అప్పట్లోనే దుబాయ్ యువరాజు,భారతీయ దౌత్యవేత్తలు ఆశ్చర్యపోయారు. అప్పటి ఆయన దుబాయ్ పర్యటన అనంతరమే హైదరాబాదులో హైటెక్ సిటీకి, టవర్ల నిర్మాణానికి ప్రత్యేక సూచనలను కూడా చేయటం జరిగింది.ఈ విధంగా చెప్పుకుంటూ పోతే రాష్ట్ర అభివృద్ధిలో అమరావతి సృష్టికర్త ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల మదిలో ప్రత్యేకమైన ముద్ర వేసుకోగా,అద్దంకి అభివృద్ధిలో అలుపెరగని పోరాటం చేస్తూ నియోజకవర్గంలోని ప్రతి గడప తడిమి చూసిన గొట్టిపాటి ఆమాత్యునిగా అద్దంకిని మరింత ప్రగతి పథంలో పయనింప చేస్తారంటూ ప్రజలు విశ్వసించడంలో ఆయన దార్శనికతకు దర్పణం పడుతుంది.

చంద్రబాబు ప్రమాణ స్వీకారాన్ని వీక్షించిన గ్రామస్తులు

విశాలాంధ్ర - యద్దనపూడి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,మంత్రుల ప్రమాణస్వీకారాన్ని యద్దనపూడి మండలం అనంతవరం గ్రామ గ్రామస్తులు గ్రామ సచివాలయంలో వీక్షించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని సురవరపుపల్లె, చింతపల్లి పాడు,యనమదల,యద్దనపూడి, పోలూరు,గన్నవరం,పూనూరు తదితర గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు సచివాలయాలలో ఎల్ఈడి స్క్రీన్‌లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలు స్క్రీన్ ద్వారా ప్రత్యక్షంగా ప్రసారాన్ని వీక్షించారు.ఈ కార్యక్రమంలో నల్లపనేనిరంగయ్య చౌదరి, కనపర్తి నాగేశ్వరరావు,గుదే తారక రామారావు,రాయపాటి సీతయ్య,కొరిటాల వంశీకృష్ణ,కోయ సతీష్,కర్లపూడి నారాయణస్వామి,సింగ్ చంద్రశేఖర్, ఈరప్పనేని వాసు, వంకాయలు పాటి సుబ్బారావు,కొరిటాల వీరయ్య చౌదరి,సూరిశెట్టి శ్రీనివాసరావు,షేక్ బాజీ, కొండల రాయుడు,సతీష్, నిమ్మల సాంబశివరావు, పెరవల్లి వెంకట్రావు,పత్తిపాటి వేణు,సోమేపల్లి బాబు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వెలుగులు విరజిల్లుతున్న ప్రభుత్వ కార్యాలయాలు

విశాలాంధ్ర - యద్దనపూడి : తెలుగుదేశం, జనసేన,బిజెపి ఉమ్మడి కూటమి ప్రభుత్వ అధికారం చేపట్టి నారా చంద్రబాబునాయుడు సీఎంగా ప్రమాణ స్వీకారం చేయనున్న నేపథ్యంలో పెద్దలపూడి మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.తహసీల్దార్ కార్యాలయం,ఎండిఓ కార్యాలయాలు విద్యుత్ కాంతులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొన్నది.గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు కూడా టీడీపీ కార్యక్రమాలలో ఉత్సాహంగా, ఉల్లాసంగా ప్రతి పాల్గొంటున్నారు.

బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పిల్లలు పనిలో ఉండకుండా బడికి వెళ్లే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ శివప్రసాద్ అన్నారు.ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలో శివప్రసాద్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరినీ బాల కార్మికులుగానే గుర్తించాలని, ఎవరైనా పిల్లలను పనిలో పెట్టుకుంటే చట్ట ప్రకారం వారిని కఠినంగా శిక్షిస్తామన్నారు. బాపట్ల లేబర్ ఆఫీసర్ ఆర్.అబ్రహం, సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ కొమ రాబత్తిన రవి ప్రదీప్,సిడిపిఓ పురుషోత్తం,సిఫార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ సిబ్బంది బడుగు కిషోర్, నాగరాజు,ఐసిడిఎస్ సిబ్బంది రోజ్‌లీనా, రాము,సులోచన,పారా లీగల్ వాలంటీర్స్ రవికుమార్,ప్రసాద్, రాజారావు, సమూయేలు పాల్గొన్నారు.

చంద్రబాబు, పవన్‌కు శివన్నారాయణ శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రిగా కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రమాణస్వీకారం చేసిన నియోజకవర్గ జనసేన ఇన్ఛార్జి నామన వెంకట శివన్నారాయణ శుభాకాంక్షలు తెలిపారు. బాపట్ల మండలం కొండుబోట్లవారిపాలెం గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం గ్రామంలోని ప్రతి ఇంటికి స్వీట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

టీడీపీ శ్రేణులు సంబరాలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ మంత్రివర్గంలో చోటు సంపాదించడంతో మండలంలోని కూటమి శ్రేణులు సంబరాల్లో మునిగిపోయారు.ఉదయాన్నే వార్తలలో అనగాని పేరు కనిపించడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. హ్యాట్రిక్ విజయం సాధించిన అనగానికి మంత్రి పదవి రావడం సముచితమని వారన్నారు. బాణాసంచా కాలుస్తూ మిఠాయిలు పంపిణీ చేస్తూ కేకులు కట్ చేసి ఆనంద ఉత్సవాలతో సందడి చేశారు.మంత్రివర్గంలో మంచి శాఖను సంపాదించి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడతారని వారన్నారు.